# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 117
పేజీలు : 08 | వెల: రూ.5/-
మంగళవారం
జనవరి 28, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



8లో..

## అడవి జంతువుల దత్తత

- రూ.2లక్షలు చెల్లించిన మంత్రి సురేఖ
- జంతు ప్రేమికులు ముందుకు రావాలంటూ పిలుపు



# భక్తజనసంద్రం



వివరాలు2లో..

మహాకుంభమేళాలో రోజురోజుకూ భక్తుల తాకిడి పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. దీంతో రోజురోజుకూ రద్దీ పెరుగుతోంది. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క. ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. ఈ సారి మహాకుంభమేళలో జనవరి 29 ప్రత్యేకం కానుంది. ఈ ఒక్క రోజే పదికోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు చేస్తారని ప్రభుత్వ అంచనా. ఇప్పుడు అన్ని దారులు పవిత్ర ప్రయాగ్ రాజ్ వైపే సాగుతున్నాయి. భక్త జనసంద్రానికి తీరమా.. అన్నట్టుగా త్రివేణి సంగమం సకల జనుల సందడితో కిక్కిరిసిపోతోంది. ఈ నెల 13న మొదలైన మహాకుంభమేళ వచ్చే నెల 26 వరకు కొనసాగునుంది. అరుదైన ఖగోళ అమరిక ద్వారా 144 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ కుంభమేళా ఆధ్యాత్మికపరంగా ఎంతో విశిష్టమైనది. దీంతో పవిత్ర త్రివేణి సంగమంలో స్నానమాచరించేందుకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు పెద్దఎత్తున ప్రయాగరాజ్ కు తరలి వెల్తున్నారు. – వరంగల్ వాయిస్ ప్రతినిధి

- మహాకుంభమేళాకు పోటెత్తిన జనం
- రేపు మౌని అమావాస్య
- పితృదేవతలకు ప్రీతికరం
- దానధర్మాలు.. నదీ స్నానాలకు పరమ పవిత్రం
- ఒక్క రోజే పదికోట్ల మంది వస్తారని అంచనా
- రాష్ట్రం నుంచి భారీ ఎత్తున తరలి వెళ్తున్న భక్తులు



## నగరాభివృద్ధికి బాటలు వేయండి

- సీఎంను కోరిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు
- సానుకూలంగా స్పందించిన రేవంత్ రెడ్డి

8లో..



## అడుగులు పడుతున్నాయ్..

- కాజీపేట బస్ స్టేషన్ పై చిగురిస్తున్న ఆశలు
- రైల్వే బృందంతో కలిసి స్థల పరిశీలన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే


పరకాల పట్టణ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించిన పెద్దలందరికీ మా ప్రత్యేక ధన్యవాదాలు. మాపై ఎంతో ప్రేమ, ఆరాధనతో ఏకగ్రీవంగా గెలిపించిన 20 వ వార్డు అన్నతమ్ములకు, అక్క చెల్లెళ్లలకు మనస్సుమాంజలులు.

మా పాలనలో అందరి సహకారంతో పరకాల పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశాం. ప్రజలకు సేవ చేస్తున్న తరుణంలో కరోనా బారిన పడి ప్రాణాపాయ స్థితికి వెళ్లిన విషయం మీ అందరికీ మరోకసారి గుర్తు చేస్తున్నాం.. అయితే పరకాల ప్రజలకు సేవ చేయడం కోసమే ఆ భగవంతుడు నాకు పునర్జన్మ ప్రసాదించాడని భావిస్తున్నాం.

ఏదేమైనా మాకు ఈ ఐదేండ్ల పరిపాలనలో సహకరించిన ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి, కౌన్సిల్ సభ్యులకు, కో-ఆప్షన్ సభ్యులకు, మున్సిపల్ ఉద్యోగులకు, సిబ్బందికి, పరకాల వ్యాపారస్తులకు, ఉద్యోగులకు, కుల సంఘాల పెద్దలకు, యువతకు, మహిళా మణులకు, ప్రజలందరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు.

సదా మీ సేవలో ఉంటానని తెలియజేస్తున్నాం..

అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు



ఇట్లు..
సోద అనిత రామకృష్ణ
మాజీ చైర్ పర్సన్, పరకాల మున్సిపాలిటీ






# భక్తజనసంద్రం

## మహాకుంభమేళాకు పోటెత్తిన జనం





- రేపు మౌని అమావాస్య
- పితృదేవతలకు ప్రీతికరం
- దానధర్మాలు..నదీ స్నానాలకు పరమ పవిత్రం
- ఒక్క రోజే పదికోట్ల మంది వస్తారని అంచనా
- రాష్ట్రం నుంచి భారీ ఎత్తున తరలి వెళ్తున్న భక్తులు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** మహాకుంభ మేళలో స్నానమాచరించ డమే ఎంతో పుణ్యం. ఈ నెల 29న మౌని అమావాస్య. కుంభమేళా జరుగుతున్న వేళలో ఈ అమావాస్య ప్రత్యేకమైనదిగా పురాణాలు పేర్కొంటున్నాయి. మౌని అంటే సంస్కృతంలో మౌనంగా ఉండటం. ఈ దినాన మౌనదీక్ష పాటించాలి. ఎవరితోనూ మాట్లాడకుండా పూర్తిగా మౌనంగా ఉండాలి. మహాశివరాత్రి ముందు వచ్చే అమావాస్య కావడంతో సాధువులు, యోగసాధకులు దీన్ని పవిత్రంగా పరిగణిస్తారు. శాస్త్రాల ప్రకారం మన ఆలోచనలకు మూలబిందువు చంద్రుడు. అమావాస్య కావడంతో ఆ రోజున చంద్రుని ప్రభావం ఉండదు. అందుకనే మన నోటి నుంచి వచ్చే మాటలపై నియంత్రణ ఉండదు. వీటి నియంత్రణకే పూర్తిగా మౌనం పాటించాలి. మన మనసుపై నియంత్రణ లేకపోతే ఏం మాట్లాడుతామో ఏం చేస్తామో తెలియదు. అందుకే పూర్తిగా మౌనంగా ఉండాలి. దీంతో అంతఃశుద్ధీకరణ జరుగుతుంది. అమితు మౌని అమావాస్య సందర్భంగా భారత రైల్వే 150 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఎవరికీ ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలుగకుండా యూపీ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.

### అమావాస్యకు ఎంతో ప్రాధాన్యం..

ఆధ్మాత్మికంగా ఈ రోజు గంగానదిలో ప్రత్యేకించి త్రివేణి సంగమంలోని జలాలు అమృతంతో సమానంగా ఉంటాయి. ఈ సమయంలో పుణ్యస్నానమాచరిస్తే ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం. ఇంత పవిత్రదినం కావడంతో ఈ రోజే కొత్తగా నాగ సాధువుల్లో చేరేవారికి దీక్షఇస్తారు. రావిచెట్టు నీడలో దీపాలు వెలిగించి పితృదేవతలకు తర్పణం కూడా పెడుతారు. హిందూ సంప్రదాయంలో అమావాస్యకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ రోజున విష్ణుమూర్తి, సూర్యభగవానులను పూజిస్తారు. ముఖ్యంగా పుష్య అమావాస్య లేదా మౌని అమావాస్య మరింత ప్రత్యేకమైంది. ఈ రోజున రాగిగిన్నెలో స్వచ్ఛమైన నీరు, ఎర్ర చందనం, ఎర్రటి పూలు వేసి.. ఆ నీటిని సూర్యుడికి సమర్పించాలి. పూర్వీకుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఉపవాసం ఉండి దానధర్మాలు చేయాలి. తులసి మొక్కను పూజించి, తులసికోట చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల పితృ దేవతల దోషాలేమైనా ఉంటే తొలగిపోతాయి. పురాణ కథనం ప్రకారం అమావాస్య రోజున గంగమ్మ తల్లి అమృతంగా మారి ఆకాశం నుంచి కిందికి దిగివస్తుందని అందరి నమ్మకం. ఈ రోజున గంగానదిలో స్నానం చేస్తే పరమపుణ్యమని, అలా అవకాశం లేకుంటే మరో నదిలోనైనా స్నానం చేయాలన్నది పెద్దల మాట. పుష్య అమావాస్య రోజున చేసే సత్కార్యాలకు గొప్ప ఫలితాలు లభిస్తాయి. ఈ అమావాస్యను లఘు పితృపక్షంగా పరిగణిస్తారు. ఈ రోజున భగవద్గీత పఠించాలి. రావిచెట్టుకు నీరుపోసి, దాని వద్ద దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల కూడా పితృదేవతలకు పుణ్యలోక ప్రాప్తి కలుగుతుంది.

### దారులన్నీ అటువైపే..

ఈ క్రమంలో మహా కుంభమేళా దారులు పవిత్ర ప్రయాగ్ రాజ్ వైపే కదులుతున్నాయి. భక్త జనసంద్రానికి తీరమా.. అన్నట్టుగా త్రివేణి సంగమం సకల జనుల సందడితో కిక్కిరిసిపోతుంది. విభుడు, దేవాదిదేవతలు దివి నుంచి దిగి వచ్చే అమృత కాలమే మహా కుంభమేళ. ఈ 45 రోజుల్లో ఏ రోజైనా త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. అందుకే భువి నలుచెరుగుల నుంచి సాధుసంతులు, అఘోరాలు, మాన్యులు, సామాన్యులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తుతున్నారు. ఇప్పటికే కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు . ఇన్ని రోజులు ఒక లెక్క. ఈ నెల 29న పోటెత్తే రద్దీ మరో లెక్క. బుధవారం మాఘమాస మౌని అమావాస్య మహిమాన్వితమైన సుదినం.. మహాకుంభ మేళలో స్నానమాచరించడమే ఎంతో పుణ్యం. ఇక మాఘ మాస మౌని అమావాస్య కలిసొచ్చిన వేళ.. గంగా స్నానం చేస్తే మరెంతో పుణ్యం. దానాలు చేస్తే జన్మ ధన్యం అనేది భక్తుల విశ్వాసం.. మౌని అమావాస్య రోజున అందరూ షాహి స్నాన్ ఆచరిస్తారు. మౌని అమావాస్య ధ్యానానికి, జ్ఞానానికి చిహ్నం. ఈరోజు మౌనంగా ఉంటూ ..పరమేశ్వుడిని ధ్యానిస్తూ పవిత్ర గంగా స్నానంచేసి పితృదేవుళ్లకు నీరాజనాలు అర్పిస్తారు. తద్వారా పూర్వీకులకు సద్గతులు కలగడం సహా అందరికీ సకల శుభాలు కలుగుతాయంటారు పండితులు.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
మంగళవారం, జనవరి 28, 2025

# తాళ్ల పూసపల్లిలో పారిశుద్ధ్య లోపం

- పొంగుతున్న మురుగు కాల్వలు
- రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీరు
- దోమల బెడదతో అంటువ్యాధులు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ప్రధాన రహదారి వీధుల వెంట ఉండే మురుగు కాల్వలు చెత్త చెదారంతో పేరుకు పోయి కంపు కొడుతున్నాయి. కాల్వల ద్వారా వెళ్లవలసిన మురుగు నీరు వెళ్లే దారి లేక రహదారిపై ప్రవహించడంతో రోడ్లు బురదగా మారాయి. అపరిశుభ్ర



వాతావరణంతో దోమల బెడద ఎక్కువై ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. గ్రామ ప్రజలు గ్రామ పంచాయితీ కార్యదర్శికి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని అంటున్నారు. గతంలో సర్పంచ్ లు పదవీ కాలంలో ఉన్నప్పుడు పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండి ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావు, సర్పంచ్ ల పదవీ కాలం ముగిసి స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో పరిపాలన జరుగుతుండడంతో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పారిశుద్ధ్య నిర్వహణను విధిగా నిర్వహించవలసిన పంచాయతీ కార్యదర్శి కనీసం పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ఆధ్వర్యంలో టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ మానస ఆర్థిక సహకారంతో మంగళవారం దంతాలపల్లి మండలంలోని దాట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై బెల్టు ఐడీ కార్డ్స్, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దాట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ పాషా మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో బలహీన వర్గాల విద్యార్థులు విద్య అభ్యసిస్తారని, వారికి టీచర్స్ క్లబ్ వారు చేయూతనందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ ఉపాధ్యాయురాలు జి.అనిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, దాతలు సహకరించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చింతల సురేష్ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాట్ల ఉపాధ్యాయులు రవీందర్, కవిత, అపర్ణ మాట్లాడుతూ టీచర్స్ లయన్స్ క్లబ్ వారు తమ పాఠశాలను గుర్తించి పాఠశాల పిల్లలకు టై, బెల్టు మెటీరియల్ అందించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ కార్యదర్శి వేలిదే సురేష్ కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, చార్టర్ ప్రెసిడెంట్ సూరం ఉపేందర్ రెడ్డి, క్లబ్ పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు చింతారామయ్య తోట రమేష్, ఇల్లందుల శ్రీనివాస్, ప్రభుత్వ ఉపాధ్యాయులు రవీందర్, అనిత, అపర్ణ, పాష, స్కావెంజర్ ఉమా పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, కేయూ :** కేంద్ర హోం సహాయ శాఖా మంత్రి బండి సంజయ్ పద్మ పురస్కారాల విషయంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ పిలుపు మేరకు మంగళవారం కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ లో బండి సంజయ్ దిష్టి బొమ్మను జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఉన్నత స్థాయి పదవిలో ఉండి కేవలం బీజేపీకి అనుకూలంగా ఉండే వారికి పద్మ పురస్కారాల ఇస్తామనేది సిగ్గుచేటని యూత్ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అలువాల కార్తీక్, జిల్లా కాంగ్రెస్ నాయకుల కర్ర హరీష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్, కట్కూరి రేవంత్, సింగారపు తరుణ్, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షులు బస్కే ప్రణయ్, హసన్ పర్తి మండల అధ్యక్షుడు వీర సుధాకర్, హనుమకొండ మండల అధ్యక్షుడు డోలి సాగర్, ఐనవోలు మండల అధ్యక్షులు కత్తి సుధీర్, వర్ధన్నపేట అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, కాజీపేట మండల ఉపాధ్యక్షులు కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు తేజ, జట్టి యుగంధర్, నితిన్, హరిచందర్, దువ్వ రజినీకాంత్, పవన్,ఎన్.పవన్, సాగర్, చరణ్, అభి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న జరిగే మహాసభను జయప్రదం చేయండి

**వరంగల్ వాయిస్, దామెర :** మండలం కేంద్రంలో దామెర గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వెయ్యి గొంతులు లక్ష డప్పులు చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న జరగబోయే మాదిగల ప్రదర్శన మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. ఏబీసీడీలు ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల ఉప కులాలు కోసం అనుబంధ సంఘాలు దామెర గ్రామ మాదిగ ప్రజలు ఇంటికి తాళాలు వేసి మాదిగ జాతి భవిష్యత్తు కొరకు జరగబోయే ప్రదర్శనకు తరలివెళ్లాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గోవిందు రవికుమార్ మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో దామెర మండల గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ మాదిగ, గ్రామ ఉపాధ్యక్షుడు దామెర ప్రశాంత్, విద్యార్థి విభాగం మాదిగ ఎంఎస్ఎఫ్ సందీప్ మాదిగ, దామెర గ్రామ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కొడకండ్ల శ్రీను మాదిగ, గ్రామ ప్రచార కార్యదర్శి దామెర సతీష్ మాదిగ, దామెర గౌరవ అధ్యక్షుడు వేల్పుల



ప్రసాద్ మాదిగ, ఎర్రడి హరీష్ మాదిగ, దామెర రమేష్ మాదిగ, వేల్పుల రాజ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దామెర వినిల్ మాదిగ, దామెర కుమార్ స్వామి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుట్ట భిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణపేశ్వరాలయంలో వైద్యాధికారుల అర్చనలు



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని కాకతీయుల గణపేశ్వరాలయం( కోటగుళ్లలో) మంగళవారం గణపురం, రేగొండ పీహెచ్ సీల వైద్యాధికారులు అల్లూరి అనూష, హిమబిందులు గణపేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపేశ్వర లింగేశ్వరుడు ఎంతో మహిమాన్వితుడని, కోరిన వారికి కొంగు బంగారంగా ఉజ్వల భవిష్యత్తును ప్రసాదిస్తున్నాడని స్వామి కృపకు పాత్రులైన పలువురు తమకు చెప్పడంతో తాము గణపేశ్వర స్వామి అనుగ్రహం కోసం స్వామివారికి పూజలు చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారితో శాస్త్రోక్తకంగా పూజలు చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు, ఆశీస్సులు అందజేశారు. అనంతరం మానవసేవే మాధవసేవగా తరిస్తున్న ఆ ఇరువురి వైద్యాధికారులకు పూజారి సన్మానాలు చేశారు. వారితోపాటు పలువురు భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్, తొర్రూర్ డివిజన్ టీం సభ్యులు కలిసి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కె.కృష్ణ కిషోర్, మరిపెడ సీఐ సతీష్ చేతుల మీదుగా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ సంస్థ పేదలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల రమేష్, మండల ప్రెసిడెంట్ కొండ్లె ఉమేష్, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు గొల్లపల్లి మహేష్, తెలంగాణ రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ, గార వీరస్వామి, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** హైదరాబాద్ బంజార హిల్స్ లో తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ కారుడు, ఉస్మానియా యూనివర్సిటీ, విద్యార్థి విభాగం బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వేల్పుకొండ వెంకటేష్, బీఆర్ఎస్వీ ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు ఏల్పుగొండ రామకృష్ణ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం-2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు సూరంపల్లి పరుశురాములు, జంగయ్య, మోటపోతుల రమేష్, రాష్ట్ర నాయకులు రత్నాకర్ రెడ్డి, విక్కీ, రాజశేఖర్, సందీప్, సుమంత్, కర్ణాకర్, సాయి ప్రదీప్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

మంగళవారం, జనవరి 28, 2025

# భద్రత అందరి బాధ్యత

## జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** భద్రత అందరి బాధ్యత అని, వాహనదారుడు రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కోరారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో బాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రవాణా శాఖ పోలీసుల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదన్నారు. మూల మలుపుల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించాలని, చరవాణిలో మాట్లాడుతూ వాహనాలు నడుపరాదని, ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. పోలీస్ కళా బృందాల ద్వారా రహదారి నిమమ నిబంధనలను గ్రామాల్లోని ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహనాల అధికారి(ఎంవీఐ) సాయి చరణ్, డీఎస్పీ, సీఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వజ్రం-2244తో అధిక దిగుబడి




వరంగల్ వాయిస్, పరకాల : మండలంలోని రాజీపేట గ్రామంలో గువ్వ సురేష్ రైతు నాటిన వజ్రం–2244 విత్తనాన్ని మంగళవారం 32 గ్రామాల రైతులకు చూపెట్టడం జరిగింది. దాదాపు 850 మంది రైతులు వచ్చి పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ విత్తనాలు పెట్టుకుంటే రైతులకు మంచి దిగుబడి వస్తుందన్నారు. ఈ తోటలో దాదాపు ఒక్క ఎకరాకు 40 క్వింటాలు ఆ పైన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారున. తెగుళ్లు, కుచ్చు ముడుతలు, వైరస్ లేకుండా మొదటి క్రాప్ నుంచి చివరి క్రాప్ వరకు సైజు సేమ్ గా ఉందని రైతులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అమ్మిరెడ్డి రాజేందర్ రెడ్డి, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ మణికంఠ ట్రేడర్స్ యజమాని శ్రీరామ్ రవీందర్, కంపెనీ ఎండీఓ విక్రమ్ కొడారి రాజు, రాజీపేట సీతారాంపురం, వెల్లంపెల్లి పోచారం, చౌటుపర్తి, నడికూడ,శనిగిరం, నరసక్కప ల్లీ, గొల్లపల్లి, నార్లపూర్, మొత్తం 32 గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయ ఏర్పాటుకు పాఠశాల పరిశీలన



**వరంగల్ వాయిస్, రేగొండ :** నూతన గోరి కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయ తాత్కాలిక నిర్వహణ కోసం మండల కేంద్రంలోని జడ్పీఎస్ హెచ్ పాఠశాలలో ఖాళీగా ఉన్న గదులను మంగళవారం రేగొండ ఎంపీడీవో ఎం.వెంకటేశ్వర్రావు పరిశీలించారు. ఉమ్మడి రేగొండ మండలం నుంచి నూతన గోరికొత్తపల్లి మండలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఏర్పాటు చేయించారు. ఇప్పటికే పాఠశాలలో తాత్కాలికంగా మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి రైతులకు ప్రజలకు సేవలందిస్తుండగా, మండల పరిషత్ కార్యాలయాన్ని అనుకూలంగా ఉన్న భవనాలను చూసి ఏర్పాటు చేయాలని పైఅధికారుల సూచన మేరకు ఎంపీడీవో వెంకటేశ్వరరావు పాఠశాలలో ఖాళీగా ఉంటున్న రూములు పరిశీలించారు. నూతన మండలం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం సొంత భవనాల నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో తాత్కాలికంగా కార్యాలయాల కోసం ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ గడ్డం రామ్ ప్రసాద్ రావు ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయాల కోసం వారు సూచించిన గదులను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాంబాబు, కారోబార్ కట్ల నాగరాజు, మాజీ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ మండల నాయకులు, ఎస్.ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మ అవార్డులు బీజేపీ అవార్డులు కావు

- గద్దర్ పై వ్యాఖ్యలకు బండి క్షమాపణ చెప్పాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి




**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** పద్మ అవార్డులు బీజేపీ అవార్డులు కావని, అవి జాతీయ అవార్డులని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షతన జరిగిన పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మ అవార్డులలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని, అవార్డుల ప్రకటనలో ఫెడరల్ స్ఫూర్తి లోపించిందన్నారు. జాతీయ అవార్డులైన పద్మ అవార్డులను దేశంలో వివిధ రంగాలలో సేవ చేసిన వారికి అవకాశం కల్పించాలని, కానీ రాజకీయంగా చూడకూడదన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో చూపిన విధంగానే పద్మ అవార్డుల ప్రకటనలో కూడా వివక్ష చూపిందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజాయుద్ధ నౌక గద్దర్ పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పద్మ అవార్డుల విషయంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల భిక్షపతి, జక్కు రాజు గౌడ్, నిమ్మల మనోహర్, ఎదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయంలో పనిచేసే కొందరు అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా తనను అవమాన పరుస్తున్నారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. 22న ఉర్సు దర్గా వద్ద మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఐదు రూపాయలకే భోజనం అన్నపూర్ణ పథకాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించగా, తమరు, మేయర్ గుండు సుధారాణి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, సీఎంహెచ్ఓ రాజారెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్ లతో పాటు అనేక మంది అధికారులు పాల్గొన్నారు. మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల ఫోటోలతో కూడిన బ్యానర్ ను ఏర్పాటు చేశారు. ఆ బ్యానర్ లో తన ఫోటో పెట్టలేదని మేయర్, సీఎంహెచ్ఓ, ఎంహెచ్ఓలను అడుగగా నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారన్నారు.తన డివిజన్లో మాకు తెలియకుండానే సాధారణ నిధులు మంజూరు చేసి పనులు జరిపిస్తున్నారని, ఏ విషయమైన అధికారులు సమాచారం అందివ్వడం లేదన్నారు. నేను ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అయినందుకే అధికారులు ప్రోటోకాల్ ను ఉల్లంఘిస్తున్నారని డివిజన్ అభివృద్ధి విషయంలో అధికారులు సహకరించడం లేదని, ప్రోటోకాల్ ఉల్లంఘన విషయంపై వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి దృష్టికి తీసుకు వచ్చానని కార్పొరేటర్ మరుపల్ల రవి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు తెలిపారు.

# సాయి చంద్రిక ఆత్మహత్యకు కారణమెవరూ..?

## ఆరేగంటి నాగరాజు గౌడ్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సాయి చంద్రిక ఆత్మహత్యకు కారణమైనటువంటి వాగ్దేవి ఫార్మసీ కళాశాలను వెంటనే మూసివేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి ఆరేగంటి నాగరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం కళాశాల వద్ద చంద్రిక ఆత్మహత్యకు కారణమైనటువంటి వాగ్దేవి ఫార్మసీ కళాశాలను వెంటనే మూసివేయాలని నిరసన చేశారు. అదేవిధంగా విద్యార్థి ఆత్మహత్యలకు కారణమవుతున్న కాలేజీ యాజమాన్యంపైన కఠిన చర్యలు తీసుకొని వారిని వెంటనే శిక్షించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున వాగ్దేవి కళాశాల ముందు జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడానికి కూడా బీసీ విద్యార్థి సంఘం వెనకడు వేయబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం నాయకులు సాయి గౌడ్, కుర్సు జనరల్ సెక్రెటరీ మహమ్మద్ పాషా, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి నాయక్, టీఆర్ఎస్వీ నాయకులు రాజేష్ గౌడ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థి మహాసేన కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి బోస్కా నాగరాజు, డీవీఎస్ఏ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# మార్గోపవర్ తో మిరప పంటలు సురక్షితం

➲ పంట క్షేత్రాన్ని పరిశీలించిన తిరుపతిరావు



**వరంగల్ వాయిస్, రేగొండ :** మిరప పంటలపై ఈ ఏడు నల్లి ఉధృతి బాగా ఉండడంతో, ప్రగతి అగ్రిసైన్స్ డైరెక్టర్, భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిరికొండ తిరుపతిరావు సరఫరా చేస్తున్న మార్గోపవర్ మందులు ఈ ప్రాంత రైతులతో పాటు ఇతర జిల్లాల రైతులు, గుంటూరు జిల్లా రైతులు మార్గోపవర్ మందుల వాడకం పట్ల మొగ్గు చూపుతున్నారు. ఈ మేరకు రేగొండ మండలం గూడెపల్లెకు చెందిన, ప్రగతి అగ్రిసైన్స్ డైరెక్టర్, జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిరికొండ తిరుపతిరావును ఇక్కడి రైతులు అభినందించడంతో పాటుగా, గుంటూరు జిల్లా రైతులు ఆహ్వానం మేరకు, రైతులతో కలిసి మంగళవారం పంట క్షేత్ర ప్రదర్శనకు వెళ్లారు. మిరప పంటలపై నల్లి నివారణకు, అధిక దిగుబడులు రావడానికి ఉపయోగపడుతున్న ప్రగతి అగ్రిసైన్స్ వారి మార్గోపవర్ మందులను గుంటూరు జిల్లా చిలకలూరిపేట ఏరియాలోని చాలామంది రైతు సోదరులు వరంగల్ నుంచి కార్గో ద్వారా తెప్పించుకోవడం జరిగిందని, రైతుల ఆహ్వానం మేరకు తోటలను సందర్శించినట్లు ప్రగతి అగ్రి సైన్స్ డైరెక్టర్ తిరుపతిరావు విలేకరులకు తెలిపారు. మార్గోపవర్ మందులను వాడుతున్న గుంటూరు–చిలకలూరిపేట ఏరియాలలోని రైతు సోదరుల మిరప పంటలను క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. మిరపలో వచ్చు అనేక సమస్యలపై తిరుపతిరావు విపులంగా రైతులకు సూచించారు. ఈ సందర్భంగా సిరికొండ తిరుపతిరావుకు పలువురు రైతులు శాలువాతో సన్మానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం సిరికొండ. తిరుపతిరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతుసోదరులు తనపై చూపిస్తున్న అభిమానానికి ధన్యవాదాలు తెలియజేశారు. రైతుబిడ్డగా, 30 సంవత్సరాలుగా రైతులతో అనుబంధం ఉన్న వ్యాపారంలో కొనసాగుతూ, రైతులపై, వ్యవసాయంపై తనకున్న అభిమానంతో రైతుసోదరులు పిలిస్తే ఎంతదూరమైనా వచ్చి , రైతు అభివృద్ధికి, రైతులకు అధికదిగుబడులు రావడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గుడిపల్లి వెంకటేశ్వర్లు, కందుల సురేష్ కుమార్, సుంద్రు బ్రహ్మయ్య, పొదలి శీను, ఉమ్మడి రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లోని గ్రామాలకు చెందిన, ఇతర జిల్లాల రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా యూజీసీ గైడ్ లైన్స్

● ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదళ్ల శరత్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఖిలా వరంగల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శివనగర్ తమ్మెర భవన్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శరత్ మాట్లాడుతూ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న యూజీసీ గైడ్ లైన్స్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదళ్ల శరత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ల్యాదెళ్ల శరత్ మాట్లాడుతూ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని విఘాతం కలిగిస్తున్న యూజీసీ గైడ్ లైన్స్ ను వెంటనే వెనిక్కీ తీసుకోవాలన్నారు. రాష్ట్ర యూనివర్సిటీల వీసీల నియామకాల్లో రాష్ట్రాలకు స్వేచ్ఛనివ్వాలని, రాజకీయాలకు అతీతంగా విద్యారంగానికి సంబంధించిన వారినే యూనివర్సిటీలకు వీసీలుగా నియమించాలన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ వ్యక్తులను ప్రొఫెసర్ లుగా నియమించడానికే యూజీసీ నూతన మార్గదర్శకాలు ఇచ్చారని, విద్యారంగంలో మత చాంధసవాదం ప్రభావం చూపుతుందని, దీని వల్ల విద్యా వ్యవస్థకు నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న విశ్వ విద్యాలయాలు అశాంతికి నిలయాలుగా మారే ప్రమాదం ఉందని, యూనివర్సిటీలపై సంఘ్ పరివార్ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తున్న యూజీసీని వెంటనే ప్రక్షాళన చేయాలని శరత్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సీహెచ్ హరీష్, శివ, శరత్, సందీప్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బొలుగొడ్డు విమలాదేవికి మంత్రి సురేఖ నివాళి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రంగశాయిపేటకు చెందిన మాజీ కార్పొరేటర్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బొలుగొడ్డు సారయ్య సతీమణి బొలుగొడ్డు విమలాదేవి మృతి చెందినందున మంగళవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు రంగశాయిపేటలోని వారి నివాస గృహానికి వెళ్లి విమలాదేవి మృతదేహం వద్ద పుష్పగుచ్చం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బోలుగొడ్డు సారయ్య వారి కుటుంబ సభ్యులను మంత్రి కొండా సురేఖ పరామర్శించి మృతిచెందిన వివరాలను అడిగి తెలుసుకొని మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్లు క్రీడల పద్మ జనార్ధన్, కత్తెరశాల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ అర్బన్ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి, సోషల్ మీడియా కన్వీనర్ సోమ లక్ష్మి, డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం, డివిజన్ నాయకులు బోలుగొడ్డు అనిల్, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, పోషాల మల్లికార్జున్, జింక రమేష్, వనం వేణు, శంకేసి అనిల్, మజ్జిగ తిరుమల్, బండ్ల ప్రవీణ్, వడ్డే శిరీష్, విసాగరం రమేష్, బొల్లికొండ విజయలక్ష్మి, బక్కి కల్పన, వనం లావణ్య, చిట్ల హేమలత తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్రాంత బోధనా ఆచార్యుల సర్వసభ్య సమావేశం



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత బోధనా ఆచార్యుల సర్వసభ్య సమావేశం, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో మంగళవారం ఆచార్య ఎ.సదానందం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని ఎజెండాలో భాగంగా యూజీసీ ముసాయిదాపై చర్చించారు. వైస్ ఛాన్సలర్ ల నియామకంపై నూతన యూజీసీ నిబంధనలను వ్యతిరేకిస్తున్నట్లు, ఇది ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమని, రాష్ట్ర ప్రభుత్వాలు కుడా మెరిట్, పరిశోధనల భూమికగా ఎంపిక చేయాలని వక్తలు తెలిపారు. అదేవిధంగా నూతన నియామకాలలో ఉన్న నిబంధనల స్థానంలో పాత నిబంధనలు కొనసాగాలన్నారు. నెట్, జాతీయ స్థాయి పరీక్షలను, పీహెచ్ డీలు ఉన్న అభ్యర్థులను మాత్రమే అర్హత ఇవ్వాలని ఆచార్య వి. రవీందర్ కోరార. తదుపరి రెండు సంవత్సరాలకు అధ్యక్షుడిగా ఆచార్య ఎ. సదానందం, కార్యదర్శిగా ఆచార్య వి.రవీందర్, కోశాధికారిగా ఆచార్య జి.వీరన్న, వైస్ ప్రెసిడెంట్ ఆచార్య ఎం.ఎర్రగట్టు స్వామి, జాయింట్ సెక్రటరీ ఆచార్య సీహెచ్. సమ్మయ్య, కార్యవర్గ సభ్యులు ఆచార్య కే. సుధాకర్ ను తిరిగి కొనసాగించాలని సర్వ సభ్య సమావేశం నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎన్. లింగమూర్తి, ఆచార్య ఇక్బాల్ అలీ, ఆచార్య ఎం.కిష్టయ్య, ఆచార్య కే. పాపి రెడ్డి, ఆచార్య ఎ.సీతారాం నాయక్, ఆచార్య ఎస్. జగన్నాథ స్వామి, ఆచార్య కె.పురుషోత్తంతో పాటు పలువురు విశ్రాంత ఆచార్యులు హాజరయ్యారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండలంలోని దేశరాజు పల్లిలో హుజరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం దేశరాజు పల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామంలో లబ్ధిదారులందరికీ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ అయిన సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు చిత్రపటానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు మహిళలు కృతజ్ఞతలతో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి , మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, ఒడితల ప్రణవ్ బాబుకు గ్రామస్తులందరూ రుణపడి ఉండాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచిగా, ఎంపీటీసీగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, మాజీ ఉపసర్పంచి మిట్టపల్లి సుభాష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సముద్రాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల ఇస్తారి, సముద్రాల ప్రభాకర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు సముద్రాల రమేష్, సముద్రాల శ్రీనివాస్, అంబాల సమ్మయ్య, సురావ సదయ్య, మాజీ వార్డ్ మెంబర్స్ సత్యం, వెంకటేష్, భార్గవ్, ఇసంపల్లి శంకర్, ఎల్లబోయిన శ్రీనివాస్, నాగుర్ల రామయ్య, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ గా డాక్టర్ కొంగ వీరస్వామి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వరంగల్ ఉమ్మడి జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ గా హనుమకొండకు చెందిన డాక్టర్ కొంగ వీరస్వామిని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ టి.చిరంజీవులు నియామక పత్రాన్ని అందించారు. మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో వీరాస్వామితో పాటు వివిధ రంగాలకు చెందిన వారిని కోఆర్డినేటర్లుగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ చిరంజీవులు మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 77ఏండ్లు అయినా 60 శాతం పైగా ఉన్న బీసీలు అభివృద్ధికి నోచుకోలేని దుస్థితిలో జరుగుతున్నబీసీ ఉద్యమాలకు దిశ దశ చూపెట్టడానికి బీసీ సమాజం నుంచి ఎదిగిన ఇంటలెక్చువల్స్ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తనతో పాటు నియమింపబడిన కోఆర్డినేటర్లు డాక్టర్ సి హెచ్ రాములు, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, డాక్టర్ కొణతం కృష్ణ, డాక్టర్ సూత్రపు అనిల్, డాక్టర్ చంద మల్లయ్య, డాక్టర్ కె సూర్య కిరణ్, మండల పరుషరాములు, న్యాయవాది రాచకొండ ప్రవీణ్, ధర్మపురి రాజగోవింద్, కొలిపాక ప్రకాష్, పెండెల సంపత్ లతో కలిసి బీసీ ఉద్యకారులతో పాటు సామాన్య ప్రజలను చైతన్యం చేయడంలో కీలకపాత్ర పోషిస్తామని అన్నారు. బీసీ సమాజ తాత్కాలిక సమస్యలపై పోరాటం చేస్తూనే అంతిమ లక్ష్యమైన రాజ్యాధికారం కోసం ముందుకు సాగుతామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలు అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేదుకు ఇంటలెక్చువల్స్ ఫోరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చామకూర రాజు, అశోక్ గౌడ్, డాక్టర్ అవ్వారు వేణు కుమార్, న్యాయవాది కొమరయ్య యాదవ్ పాల్గొన్నారు.

# లాడెళ్లలో ఉచిత ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, దామెర :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గం మాట్లాడుతూ లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బీపీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి 88 మందికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జె.కిషన్ రావు, డా.మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ.గంగాధర్, సతీష్, శ్రీకాంత్, నర్సింహా చారి, పోషాలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ ఇంటలెక్చువల్ ఫోరం యునైటెడ్ వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గా కుసుమ సూర్య కిరణ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర బీసీ మేధావుల వేదిక యునైటెడ్ వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ గా 60వ డివిజన్ బ్యాంక్ కాలనీకి చెందిన డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ తెలంగాణ రాష్ట్ర బీసీ మేధావుల వేదిక చైర్మన్ టి చిరంజీవులు చేతుల నియామక పత్రాన్ని స్వీకరించారు. బీసీల అభ్యున్నతికి పాటుపడతానని జనాభా ప్రాతిపదికన బీసీలు ఎక్కువగా ఉన్న రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారన్నారు. వారి అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తానని డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ తెలిపారు.

## వరంగల్ వాయిస్ ది అక్షర పోరాటం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ వాయిస్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను  డెస్క్ ఇంచార్జి గోలి రవి, స్టాఫ్ రిపోర్టర్ సిద్దోజు రాకేష్ ఆధ్వర్యంలో సుబేదారి మహిళ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ సువర్ణ, హనుమకొండ ఆర్టీఏ ఇన్ స్పెక్టర్లు కిషోర్, రమేష్ రాథోడ్ లు మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ప్రజా సమస్యలపై అక్షర పోరాటం చేస్తున్న వరంగల్ వాయిస్ యాజమాన్యాన్ని, సిబ్బందిని వారు అభినందించారు. వరంగల్ వాయిస్ ప్రజాభిమానాన్ని పొందడంలో ముందువరసలో ఉంటుందన్నారు. సమాజ హితం కోసం అలుపెరగని పోరాటం వరంగల్ వాయిస్ దినపత్రిక చేస్తుందని కొనియాడారు.



## రేపు రాష్ట్ర స్థాయి మహిళ మహాసభ

**వరంగల్ వాయిస్, కాజీపేట :** బాల వికాస ఆధ్వర్యంలో బుధవారం బాల వికాస పీడీటీసీ ఫాతిమానగర్, హనుమకొండలో సుస్థిర వ్యాపారం–మహిళా వికాసం అనే అంశంపై రాష్ట్ర స్థాయి మహిళ మహాసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నుంచి సుమారు 3000 మంది మహిళా లీడర్లు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి  ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కె.ఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి హాజరుకానున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పీఆర్ఓ శివరాం కోరారు.

## పీడీఎస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి

### కేయూలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, కేయూ :** భద్రాచలంలో ఫిబ్రవరి 4 ,5 తేదీల్లో జరుగు పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు కోరారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పీడీఎస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ పీడీఎస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ ప్రారంభిస్తారని," మతోన్మోద ఫాసిజం –విద్యార్థులపై దాని ప్రభావం" అనే అంశాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు రమేష్ పట్నాయక్ బోధిస్తారని, "జాతీయ ఉద్యమంలో విప్లవ విద్యార్థుల పాత్ర" అనే అంశాన్ని పీడీఎస్ యూ. మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల అశోక్ బోధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ రాష్ట్ర నాయకురాలు కావ్య, జిల్లా నాయకులు వినయ్, పృధ్వీరాజ్, అనూష, సంగీత, పవన్ కళ్యాణ్, గణేష్, శ్రీజ, జ్యోతి, సాధన, మానస, సాత్విక, చందన తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీ జోలికి వస్తే ఖబర్దార్..

- పద్మశాలి బీసీ కాలనీలో కబ్జాలు
- పోలీసులకు, ఎమ్మార్వో కు కాలనీవాసుల ఫిర్యాదు



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని నిరుపేద పద్మశాలి కులస్తులు రోడ్డెక్కారు. పేదల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిలో ఇండ్లు నిర్మించుకుంటే ఎస్సీ కులానికి చెందిన కొందరు భయభ్రాంతులకు, బెదిరింపులకు పాల్పడుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీసీ కాలనీ కుటుంబాలంతా కమలాపూర్ పద్మశాలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దండు కట్టాయి. మంగళవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో, రెవెన్యూ కార్యాలయంలో సదురు బాధితులు కంప్లైంట్ చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు. బీసీ కాలనీలో 122 మందికి 1987లో ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయిస్తే కమలాపూర్ కు చెందిన కొంతమంది ఎస్సీ కులస్తులు కాలనీ వాసులను కొద్ది



సంవత్సరాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఇండ్లు కట్టుకుంటుంటే మాకు చెందిన భూమి అంటూ ఇంటి నిర్మాణాలు ఆపుతూ ఇబ్బందులకు గురి చేయడంతో పాటు, డబ్బులు డిమాండ్ చేయడంతో కొద్ది సంవత్సరాలుగా అప్పులు చేసి మరి డబ్బులు చెల్లించామని, మహిళలని చూడకుండా దురుసుగా మాట్లాడడంతో పాటు పద్మశాలి కులస్తులను కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక వారి ఆగడాలు భరించలేక ఇవాళ మీకు ఫిర్యాదు చేస్తున్నామని, వారి వేధింపులతో ఇక మేము బతకలేమని, మాకు ప్రాణభయం ఉందని వెంటనే పూర్తిస్థాయి విచారణ జరిపించి అతడి బాధల నుంచి మమ్మల్ని విముక్తి చేయాలన్నారు. మాకు న్యాయం చేయకుంటే ఇంటిల్లిపాదితో కలిసి నిరాహార దీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు

## పోలీస్ కమిషనర్ ను కలిసిన టీయూడబ్ల్యూజే నాయకులు



**వరంగల్ వాయిస్, హనమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్  వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్–143) హనుమకొండ జిల్లా కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీనీ సీపీ అభినందించారు. జర్నలిస్టులకు పోలీసులతో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని సీపీ తెలిపారు. త్వరలో పోలీస్ వర్సెస్ జర్నలిస్ట్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ పెట్టుకుందామని సీపీ అన్నారు. యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్, కోశాధికారి పొగాకుల ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఆరెల్లి కిరణ్, చింతల సత్యనారాయణ, సిరిమల్ల సదానందం, గోకరాపు శ్యామ్, బుడిగే శ్రీనివాస్, దొమ్మటి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులు మైదం సుధాకర్, బొమ్మగాని ఆదర్శ్ గౌడ్, పోడిశెట్టి కర్నాకర్, గడ్డం రాజు, స్వర్గం సంపత్, సీపీని కలిసిన వారిలో ఉన్నారు.

## అఖిల పక్ష కమిటీ అత్యవసర సమావేశం



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** శ్రీ హనుమాన్ వ్యాయామశాల, ఖిలావరంగల్ (పడమర కోట) పూర్వ కమిటీ సభ్యులు, అఖిల పక్ష కమిటీ సభ్యులు అత్యవసర సమావేశం పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో పుట్ట రాజేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. శ్రీ హనుమాన్ వ్యాయామశాలకు చెందిన 435 చదరపు గజాల స్థలాన్ని పరిరక్షించాలని, ఆ స్థలంలో ఒక మంచి భవనాన్ని నిర్మించి యువతకు ఉపయోగ పడే విధంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మరో కార్యవర్గ సభ్యుడు తవుడుశెట్టి యాకయ్య మాట్లాడుతూ శ్రీ హనుమాన్ వ్యాయామశాల పరిరక్షణ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో భూతం సారంగపాణి, కలవచర్ల సుధాకర్, ధర్మపురి రాజగోవిందు, దిడ్డి రాములు, బండి కోటి, మంతిని చక్రదారి, అడిగోప్పుల ధనుంజయ, పెసరు సారంగపాణి, సీహెచ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కవులు, కళాకారులు సమాజానికి కళ్లు

- లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న



**వరంగల్ వాయిస్, జనగామ :** కవులు, కళాకారులు సమాజానికి కళ్ల వంటి వారని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. పూర్వ జిల్లా గవర్నర్ కవి, రచయిత లయన్ పొట్లపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ జనగామ, జనగామ ఆబాద్ సంయుక్త ఆధ్వర్యంలో వైఎస్ఎస్ఆర్ లయన్స్ భవన్ లో ఏర్పాటు చేసిన అభినందన సమావేశానికి అధ్యక్షుడు వై.సంజీవ రెడ్డి అధ్యక్షత వహించగా పరశురాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించటంలో కవులు కళాకారులు పాత్ర కీలకం అని అన్నారు. కార్యక్రమ సమన్వయ కర్తలు, జోన్ ఛైర్మన్ లు పజ్జూరి జయహరి, శ్రీభాష్యం రఘు, నాగబండి రవీందర్ లు సన్మాన గ్రహీతలను సభకు పరిచయం చేశారు. కొలిపాక బాలయ్య, లగిశెట్టి ప్రభాకర్, జి. కృష్ణ, గుగ్గిళ్ల నరసయ్య, పెట్లోజు సోమేశ్వరచారి, జనగామ శంకర్ లను శాలువాలు జ్ఞాపికలతో సన్మానించారు. సన్మానానికి స్పందించిన జి.క్రిష్ణ మాట్లాడుతూ రంగస్థలంలో రారాజులు నిజ జీవితంలో దుర్భలులమైన మమ్మల్ని మా సేవలను గుర్తిస్తూ సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. డా. గంగిశెట్టి ప్రమోద్ కుమార్, కృష్ణజీవన్ బజాజ్, పులగం సురేశ కుమార్ తదితరులు పాల్గొన్నారు.  అలాగే, జనగామ సూర్య క్లబ్ లో ఇదే సందర్భం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ జనగామ సూర్య క్లబ్ అధ్యక్షుడు నల్లా యాదగిరి అధ్యక్షతన రీజియన్ ఛైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో కవి లగిశెట్టి ప్రభాకర్, కళాకారుడు జి. క్రిష్ణ, చిత్ర కారుడు మసురం రాజేంద్ర ప్రసాద్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్, డి. పూర్ణచందర్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, జి. కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్-17 క్రికెట్ కు సహస్ర ఎంపిక

- అభినందించిన జిల్లా క్రీడల అధికారి అశోక్ కుమార్
- బాలికలు క్రీడల్లో రాణించాలంటూ ఉద్బోధ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా కేంద్రంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం( జేఎన్ఎస్) లో గత మూడు సంవత్సరాలుగా క్రికెట్ శిక్షణ తీసుకుంటున్న సహస్ర తెలంగాణ రాష్ట్ర బాలికల క్రికెట్ అండర్-17 జట్టుకు ఎంపికైంది. ఈ మేరకు క్రికెట్ క్రీడాకారిణి సహస్రను మంగళవారం హనుమకొండ జిల్లా యువజన, క్రీడల అధికారి గూగులోత్ అశోక్ కుమార్ అభినందించారు. బాలికలు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షించారు. దండుగల రవిరాజ్-సుష్మల కూతురైన సహస్ర ఇటీవల ఖమ్మంలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.జీ.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలికల అండర్-17 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు తరపున ఆడుతూ ఆల్ రౌండర్ గా మంచి ప్రదర్శన కనబరిచి, తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైందని తెలిపారు. ఫిబ్రవరి 2 నుంచి హర్యానా రాష్ట్రంలోని పంచకులలో జరిగే జాతీయ స్థాయి బాలికల అండర్ -17 క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న సహస్ర మెరుగైన ప్రతిభ కనబరిచి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని బాలికల క్రీడలకు ఎనలేని కృషి, ప్రోత్సాహంతో పాటు అన్ని విధాల తోడ్పాటునందించడానికి ఎల్లవేళలా హనుమకొండ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ముందుంటుందని తెలిపారు. తన కోచింగ్ తో బాలురులతో సమానంగా బాలికలకు క్రికెట్ లో శిక్షణ ఇస్తూ వారిని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయికి అందిస్తున్న డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ(డీఎస్ఏ) క్రికెట్ కోచ్ మహమ్మద్ అఫ్జల్ ను ప్రత్యేకంగా అభినందించారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, హనుమకొండ జిల్లా సెక్రెటరీ దస్రు నాయక్, వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి మార్నేని ఉదయభాను రావు, బండారి ప్రభాకర్, మహమ్మద్ అస్లాం, జిమ్నాస్టిక్ కోచ్ నరేందర్, పీఈటీ ననూగురి రమేష్ తదితరులు సహస్రను అభినందించారు.



# కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా స్పర్శ్ లెప్రసి అవేర్ నెస్ క్యాంపెయిన్ (SLAC)కార్యక్రమాన్ని వరంగల్ డీఎంహెచ్ఓ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.సాంబశివరావు ప్రారంభించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లెప్రసీ వ్యాధి మైక్రో బాక్టీరియాలేప్రీ అనే సూక్ష్మక్రిముల ద్వారా సంక్రమించే వ్యాధి అని తెలిపారు. వ్యాధిగ్రస్తులకు శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు, స్పర్శ లేకపోవడం, పాదాలు, చేతివేళ్లు తిమ్మిర్లు వంటి లక్షణాలుంటాయన్నారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని అరికట్టువచ్చన్నారు. అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞ ను చేయించారు. లెప్రసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మోహన్ సింగ్ మాట్లాడుతూ ఈ స్పర్శ్ లెప్రసి అవేర్ నెస్ క్యాంపెయిన్ (SLAC)30 జనవరి నుంచి 13 ఫిబ్రవరి వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో నరసింహా రెడ్డి, అనుపమ, వెంకన్న, సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహంలో.. బల్దియా కమిషనర్

- రాత్రి బసతో హల్ చల్
- విద్యార్థులతో మమేకమైన అశ్విని తానాజీ వాఖడే



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ పట్టణంలోని ఉర్సు గుట్ట సమీపంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను సోమవారం రాత్రి వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, ఉప కమిషనర్ ప్రసన్నారాణితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాయంత్రం హాస్టల్‌కు చేరుకున్న కమిషనర్ విద్యార్థులతో మమేకమై వారికి అందిస్తున్న ఆహారం, హాజరు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి దినచర్యపై ఆరా తీశారు. హాస్టల్ ప్రాంగణం, వంటశాల, స్టోర్ రూం, కూరగాయలు భద్రపరిచే గది, సీసీ కెమెరాల నిర్వహణను స్వయంగా కమిషనర్ పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి రాత్రి భోజనం చేశారు. మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని, తాజా కూరగాయలు, ఆకుకూరలు అందించేలా కాంట్రాక్టర్ కు సూచించాలని కమిషనర్ తెలిపారు. పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. హాస్టల్ నిర్వహణపై విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న కాస్మోటిక్స్ ఛార్జీలు, తదితర వస్తువులు అందాయా అని ఆరా తీశారు. విద్యార్థులు హాస్టల్లో ఎలాంటి సమస్య ఉన్నా అధికారులతో పాటు తన దృష్టికి తేవాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కళాశాలలో విద్యార్థినులతో కలసి కమిషనర్ రాత్రి బస చేశారు. మంగళవారం ఉదయం 5 గంటలకు రెసిడెన్షియల్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు చేసిన యోగ ఆసనాలను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, వార్డెన్లు ప్రియ, వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.







# కార్మిక భవన్ కూల్చివేతపై నిరసన

- కారకులను అరెస్ట్ చేయాలని డిమాండ్
- వరంగల్ చౌరస్తాలో ధర్నా

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆజంజాహి మిల్లు కార్మికుల ఉపయోగార్థం నిర్మించిన కార్మిక భవన్ ను కూల్చివేసిన కాసం పుల్లయ్యను అరెస్టు చేయడంతో పాటు వారికి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీసీయూ, ఐఎఫ్టీయూ, సీటీఓ, ఇతర ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ కాసం పుల్లయ్య, నమఃశివాయ కార్మిక భవన్ కార్యాలయాన్ని దౌర్జన్యంగా కూల్చివేసి బీరువాలో భద్రంగా దాచిన యూనియన్ కు సంబంధించిన విలువైన పత్రాలు, ఆర్థిక సంబంధమైన డాక్యుమెంట్లను ఎత్తుకెల్లారని ఆరోపించారు. అదే విధంగా స్థలం రిజిస్ట్రేషన్ విషయంలో సహకరించిన వారిపూ కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కూల్చి వేతలో గత యూనియన్ నాయకులు చిక్కుడు ప్రభాకర్, అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, జన్ను ప్రభాకర్ లు కాసం పుల్లయ్యకు రిజిస్ట్రేషన్ విషయంలో సహకరించి కార్మిక వర్గానికి ద్రోహం చేసి సంతకాలు పెట్టారని మండిపడ్డారు. అదే విధంగా సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసి 318 మంది కార్మికులకు ఆజంజాహి మిల్లు భూమిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల సందీప్, కొమ్ముల కృష్ణ, ఆర్ఎల్ బిక్షపతి, మల్లేశం, శ్యామ్, గజ్జల శ్యామ్, సింగిరెడ్డి యశోద, సరోజన, సూర్య భాను, కోళ్లపాక క్రిష్టినా, పాలకొండ సుధాకర్, జుట్టుకొండ రవి, శంకర్, జన్ను రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# షాపింగ్ మాల్స్ పేరుతో.. అక్రమ నిర్మాణాలు

- నిబంధనలు అతిక్రమించిన బట్టల షాపులు
- పర్మిషన్ రద్దు చేయాలని కమిషనర్ కు వినతి

**వరంగల్ వాయిస్, చౌరస్తా :** గత కొన్ని సంవత్సరాలుగా కాసం పుల్లయ్య షాపింగ్ మాల్ పేరుతో వరంగల్ చౌరస్తా, పిన్నవారి వీధి, బట్టల బజార్, సంతోషిమాత ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తులు నిర్మించి అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి భవన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు వినతి పత్రం అందజేశారు. ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, కాశిబుగ్గ జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ కొణతం కృష్ణ, 'మానాన్న' ఆజంజాహి మిల్ కార్మికుడు కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు, చెరువులు, భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ల లక్ష్మణ్, తెలంగాణ ప్రజాఫ్రంట్ కో-కన్వీనర్ బి.రమాదేవి,



పౌరహక్కుల సంఘం నాయకులు కాంపెల్లి ప్రవీణ్, పీడీఎం జిల్లా అధ్యక్షుడు గుడికందుల క్రాంతికుమార్ మంగళవారం బల్దియా కార్యాలయంలో కమిషనర్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన బట్టల షాపులపై తక్షణమే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ఆజంజాహి మిల్ యూనియన్ ఆఫీసును అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని షాపింగ్ కాంప్లెక్స్ కోసం మునిసిపల్ ఇచ్చిన పర్మిషన్ ను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# అడుగులు పడుతున్నాయ్..

- కాజీపేట బస్ స్టేషన్ పై చిగురిస్తున్న ఆశలు
- రైల్వే బృందంతో కలిసి స్థల పరిశీలన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే

**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణంపై ఆశలు చిగురిస్తున్నాయి. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంత్రాంగంతో అడుగులు పడుతున్నాయి. కాజీపేట రైల్వే స్టేషన్ ఆవరణలో నూతన బస్ స్టేషన్ నిర్మాణం కోసం ఎస్సీఆర్ అడిషన్ డివిజన్ రైల్వే మేనేజర్ ఎం.గోపాల్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ప్రంజల్ కేశర్వాణి బృందం మంగళవారం ఇక్కడికి చేరుకుంది. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలిసి వారు వివిధ స్థలాలను పరిశీలించారు. రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న కుడి వైపున కానీ ఎడమ వైపున కానీ బస్ స్టాండ్ నిర్మాణానికి అనువైన స్థలాలు ఉన్నాయని రైల్వే అధికారులకు సూచించారు. నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తారని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..అతికొద్ది రోజుల్లోనే రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తి అవుతుందని, తదనంతరం కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు



వస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మావతి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**పేదలకు ఆర్థిక భరోసా..**

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ కనకదుర్గ కాలనిలోని ఎంపీ నివాసంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఐదుగురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులకు రూ.2.55లక్షల విలువకలిగిన చెక్కులను అందజేశారు.

**కావ్యను కలిసిన డీసీ**

జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డి మంగళవారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యని మర్యాద పూర్వకంగా కలిశారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ మొట్ట మొదటి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.కృష్ణారెడ్డికి ఎంపీ పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## 30న చిన్న పిల్లల
# ఉచిత గుండె వైద్య శిబిరం



కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, హైదరాబాద్ వారి ఆదేశానుసారం ఈ నెల 30వ తేదీ గురువారం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో 0 నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన వారందరికీ ఉచితంగా గుండె వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్బీఎస్కే, డీఈఐసీ, అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పిల్లలకు ఉచితంగా 2డి ఎకో వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వైద్య శిబిరం ఎంజీఎంలోని పిల్లల ఓపీ విభాగం పైన డీఈఐసీ సెంటర్ లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని సూచించారు. ఈ అవకాశాన్ని వరంగల్ ఉమ్మడి జిల్లాలోని వారందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి.సాంబశివరావు కోరారు.

-వరంగల్ వాయిస్, ఎంజీఎం



# మతోన్మాదికి శిక్ష.. పూజారి ఆత్మకు శాంతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మతోన్మాది చేతిలో 2018 లో హత్యకు గురైన మట్టెవాడ సాయిబాబా గుడిలోని అయ్యగారు సత్యనారాయణ, అయ్యగారి కుటుంబానికి మద్దతుగా అప్పుడు హనుమకొండలో నిరసన కార్యక్రమం చేయగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అకారణంగా తమ మీద హనుమకొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిందనికార్పొరేటర్ రావుల కోమల-కిషన్ ,హన్మకొండ జిల్లా బీజేపీ జిల్లా కార్యదర్శి బైరి శ్రవణ్ కుమార్ తెలిపారు. నేడు పీటీసీ కోర్టుకు హాజరయ్యామని తెలిపారు. తదుపరి విచారణ మార్చ్ 10కి వాయిదా పడిందే. ఈ సందర్భంగా అయ్యగారు సత్యనారాయణ హత్యకు నిరసనగా నాడు హిందువులందరూ సంఘటితమై చేసిన పోరాటానికి గాను జనవరి 24న వరంగల్ జిల్లా కోర్ట్ మతోన్మాది సయ్యద్ హుస్సేన్ కు జీవిత ఖైదీ శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును స్వాగతిస్తూ ఈ పోరాటంలో మేము కూడా భాగస్వాములైనందున,కేసులైనప్పటికీ అంతిమంగా మతోన్మాదికి శిక్షపడడం ద్వారా న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. కోర్టుకు హాజరైన వారిలో 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల-కిషన్ ,హన్మకొండ జిల్లా బీజేపీ జిల్లా కార్యదర్శి బైరి శ్రవణ్ కుమార్, బీజేపీ జిల్లా నాయకులు పొనగోటి వెంకట్ రావు, మోత్కూరి రాము, సిరిపురం శ్రవణ్, భాస్కర్ ఉన్నారు.




# ఇబ్బందులకు గురిచేస్తే శిక్ష తప్పదు

**వరంగల్ వాయిస్, క్రైం :** ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినం వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షలో భాగంగా మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్న అంశాలపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందన్నారు. ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని సీపీ పోలీస్ అధికారులకు సూచించారు.

# నగరాభివృద్ధికి బాటలు వేయండి

**సీఎంను కోరిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు**
**సానుకూలంగా స్పందించిన రేవంత్ రెడ్డి**

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** వరంగల్ జిల్లాతో పాటు నగర అభివృద్ధికి బాటలు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కోరారు. వరంగల్ జిల్లా అభివృద్ధిపై మంగళవారం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య తదితరులు కలిసి చర్చించారు. వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను వేగవంతం చేసి వీలైనంత తొందరలో హాస్పిటల్ ను ప్రారంభించి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాంపూర్ మడికొండ గ్రామాల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ ద్వారా గాలి, తాగునీరు కలుషితం అవుతోందని విపరీతమైన పొగ ద్వారా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున తక్షణమే డంపింగ్ యార్డ్ ను అక్కడినుంచి తరలించాలని కోరారు. గ్రేటర్ వరంగల్ నగరానికి మంజూరైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి డీపీఆర్ తయారుచేసి త్వరితగతిన పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు. వరంగల్ ఔటర్ రింగ్ రోడ్ కు సంబంధించిన ఎస్టిమేషన్స్ తొందరగా తయారుచేసి పనులు ప్రారంభించాలని సూచించారు. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే జనవరి 31 నాడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. అడిగిన వెంటనే వరంగల్ అభివృద్ధిపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ఎమ్మెల్యేలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# అడవి జంతువుల దత్తత

- రూ.2లక్షలు చెల్లించిన మంత్రి సురేఖ
- జంతు ప్రేమికులు ముందుకు రావాలంటూ పిలుపు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హనుమకొండ కాకతీయ జూలాజికల్ పార్క్ లోని నీల్గాయ్, సాంబార్ డీర్, చౌసింగా, అడవి దున్నలను ఒక్కోటి చొప్పున మంగళవారం దత్తత తీసుకున్నారు. ఈ మేరకు కాకతీయ జూ పార్క్ అసిస్టెంట్ క్యురేటర్ మయూరి రాంనగర్ లోని మంత్రి కొండా సురేఖ నివాసానికి వచ్చి వన్యప్రాణుల దత్తత ప్రక్రియను పూర్తి చేశారు. సంవత్సర కాలానికి ఒక్కో వన్యప్రాణికి ఆహారం, సంరక్షణ కోసం రూ.50 వేల చొప్పున మొత్తం నాలుగు వన్యప్రాణులకు కలిపి రూ.2 లక్షలను మంత్రి సురేఖ ఆన్లైన్ లో చెల్లించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ జూలో వన్యప్రాణులను దత్తత తీసుకోవడానికి పక్షి ప్రేమికులు, జంతు ప్రేమికులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యక్తులు, సంస్థలు, సంఘాలు వారి వారి సామర్థ్యాన్ని బట్టి చిన్న చిన్న పక్షులు, తాబేళ్ళు మొదలు పులుల వరకు మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరం చొప్పున దత్తత తీసుకుని, వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టవచ్చని సురేఖ సూచించారు. జంతు ప్రేమికులు అటవీ అధికారులను సంప్రదించి వన్యప్రాణుల దత్తతకు సంబంధించిన మార్గదర్శకాలను అనుసరించి, వారి వారి ఇష్టానుసారం జంతువులను దత్తత తీసుకునే వెసులుబాటును అటవీశాఖ కల్పిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వన్యప్రాణుల దత్తత కోసం చేసిన చెల్లింపులకు ఆదాయ పన్ను మినహాయింపు, ఇతర ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అటవీ అధికారులకు మంత్రి సురేఖ సూచించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com